నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
బుధవారం 16 ఏప్రిల్ 2025 పేజీలు 8

# అధికారుల కన్నుసన్నల్లో బెల్టు దుకాణాలు

## గ్రామాల్లో జోరుగా మద్యం విక్రయాలు - ఉరురా వెలిసిన మద్యం దుకాణాలు

## ప్రతి గ్రామంలో నాలుగైదు బెల్టు దుకాణాలు - కన్నెత్తి చూడని ఎక్సైజ్

పామూరు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలిశాయి. మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతుంది. పామూరు మండల పరిధిలోని గ్రామాలలో బెల్ట్ షాపుల దందా మూడు బాటిల్లు ఆరు కాసులుగా తయారైంది. గ్రామాల్లో బెల్ట్ షాపులు అందుబాటులో ఉండటంతో పొద్దంతా కష్టపడి పని చేసి సంపాదించిన కూలీ డబ్బులతో మద్యం తాగుతూ సంసారాలను పాడు చేసుకుంటున్నారు. పేరుకే కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. రాత్రి అయితే అక్కడ పండుగ వాతావరణం కనబడుతూ చుట్టూపక్కల వారికి ఇబ్బంది తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో యథేచ్ఛగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నా నిర్మూలించాల్సిన ఎక్సైజ్ శాఖ కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకెళ్దాం

## మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

## ఎమ్మెల్యేలు దామచర్ల, బి.ఎన్ చేతులమీదుగా మహిళలకు చీరలు పంపిణీ







ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా చర్చి సెంటర్ నుంచి అంబేద్కర్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తనంతరం అంబేద్కర్ భవనంలో జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్ విజయకుమార్ చేతుల మీదగా 500 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు లీగల్ అడ్వైజర్ కరవాది అనిల్, మాల మహానాడు వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకట్రావు, మాల మహానాడు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో జిల్లా, నియోజకర్గానికి సంబంధించి పలు సమస్యలపై చర్చించారు.



# ఉపాధి పనుల్లో పురోగతి సాధించాలి

## లక్ష్యం మేరకు అందరికి పని కల్పించాలి

## కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు అందరికి పని కల్పించి, ఉపాధిహామీ పనుల్లో పురోగతి చూపాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం చీమకుర్తి మండలం పి.నాయుడుపాలెం పంచాయితీలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత పశువుల నీటి తొట్టె నిర్మాణాన్ని పరిశీలించి, నాణ్యతతో త్వరగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా ఫీడర్ ఛానల్‌లో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీల దగ్గరకు వెళ్లి ఎన్ని రోజుల నుండి పని చేస్తున్నారని, ఎంత పని చేసారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టిక ప్రకారం కూలీలు హాజరయ్యారా లేదా పరిశీలించారు. పనిప్రదేశంలో తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుని పనిచేసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత ఉపాధి హామీ పథకం సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కురాకుల వెంకటేశ్వరరెడ్డి, మల్లికార్జునరెడ్డి పొలంలో నిర్మించిన ఫారం పాండ్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసఫ్‌కుమార్, తహసీల్దారు బ్రహ్మయ్య, పరిపాలన అధికారి వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలి

## అవగాహన కల్పించేలా సదస్సులు ఏర్పాటు చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జె.వెంకటమురళి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాల్య వివాహాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వీక్షణ సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాల వలన తల్లికి, పుట్టే బిడ్డలకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలను నిషేధించాలని, పూర్తిగా అరికట్టాలని అన్నారు. సరైన వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలన్నారు. సరియైన వయసు రాకమునుపే వివాహాలు చేసినచో తల్లికి ప్రసవ సమయంలో ఇబ్బందులు, తల్లికి గాని, బిడ్డకు గాని ఆరోగ్యపరమైన, ప్రాణాంతకమైన సమస్యలు వస్తాయని అన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలను గమనించిన యెడల జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలన్నారు. జిల్లా యంత్రాంగం సరియైన చర్యలు తీసుకుని వాటిని ఆపడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. పాఠశాలలో పిల్లలు డ్రాప్ ఔట్స్ లను గమనించి, చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో, కళాశాలలోనూ విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని అన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని అన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న వారు, చేసినవారు చట్టరీత్యా శిక్షార్హులని, వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, చర్యలు తీసుకోబడతాయని తద్వారా ఇతరులకు ఈ విషయంపై అవగాహన ఏర్పడుతుందని అన్నారు. బాల్య వివాహాలపై పూజారులకు, ఇమామ్లుకు, పాస్టర్ల కు అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు గ్రామాల పరిధిలో గ్రామ కమిటీలు, మండల పరిధిలో మండల కమిటీలు, జిల్లా పరిధిలో జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. గ్రామ కమిటీల్లో సచివాలయ మహిళా పోలీస్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని అన్నారు. మున్సిపాలిటీలు, మండల పరిషత్ బడ్జెట్లో 15% నిధులను అంగన్ వాడి సెంటర్లకు కేటాయించాలని తెలిపారు. ఆ నిధుల ద్వారా అంగన్ వాడి సెంటర్లకు కావాల్సిన మౌలిక సదుపాయాల కోసం ఉపయోగిస్తారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎడల పాఠశాలలో గల ఆట స్థలమును, మరుగుదొడ్లను వాడుకునే అవకాశం కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. అంగన్వాడిలో అయిదేళ్ల వయస్సు నిండిన పిల్లలను తప్పనిసరిగా ఒకటో తరగతి నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలోని మౌలిక వసతులు, ప్రభుత్వం అందించే పథకాల గురించి అవగాహన కల్పించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు అంగన్‌వాడిలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని వాతావరణం సరిపడే విధంగా, పాఠశాలల్లోనే చదువుకునే విధంగా పిల్లలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలో పదో తరగతి చదివి పాసై ఇంటర్మీడియట్ కు వెళ్లే విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ కళాశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, సర్వశిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వీక్షణ సమావేశం ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, అన్ని మండల ఎంపీడీవోలు, ఎంఈవోలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# గృహ నిర్మాణశాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: గృహ నిర్మాణాల లో లక్ష్యాల మేరకు అధికారులు పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణాలపై ఆ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పేదలకు మంజూరు చేస్తున్న పక్కా గృహాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాల సాధనలో నిర్లిప్తంగా ఉండరాదన్నారు. పక్కా గృహాల నిర్మాణా లకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను లబ్ధిదారులు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గృహాల నిర్మాణాలలో చీరాల డివిజన్ పురోగతి లేకపోవడంపై సంబంధిత డిఈ ని ప్రశ్నించారు. గృహాలు మంజూరైన వారికి ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పించాలన్నారు. పక్కా గృహాలు కావాలని తాజాగా నిర్వహించిన సర్వేలో 13 వేల మంది ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని ఆయన చెప్పారు. అర్హులైన వారందరికీ గృహాలు మంజూ రయ్యేలా కుల, ఆదాయ, నివాస, పొజిషన్ ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ అధికారులు తక్షణమే మంజూరు చేయాలని ఆదేశించారు. 15,321 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులను ఎంపిక చేయగా 3,576 మందికి గృహాలను మంజూరు చేశామన్నారు. ప్రభుత్వం నుంచి అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నప్పటికీ ఎందుకు నిర్మించుకోవడంలేదని అధికారులను నిలదీశారు. మార్టూరు మండలంలో 532 పక్కా గృహాలు నిర్మించాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు 31 గృహాలు మాత్రమే నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు. పురోగతి 5.39 శాతంగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాపట్ల మండలంలో 1,121 గృహాలు నిర్మించాలని లక్ష్యం కాగా, 52 పూర్తి చేయడం ఏమిటన్నారు. ఈ సమా వేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటే శ్వర్లు, డిఈలు, ఏఇలు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ అద్దంకి ఆధ్వర్యంలో సింగరకొండ లోని శ్రీరామ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అద్దంకి కొత్త పేటకు చెందిన కీర్తి శేషులు గుంజి వెంకాయమ్మ జ్ఞాపకార్థం, వారి కుమారుడు రొటేరియన్ గుంజి హనుమంతరావు సౌజన్యంతో, కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, పువ్వాడ రామ కోటేశ్వరరావు, అద్దంకి లేవి ప్రసాద్, చిన్ని మురళీ కృష్ణ, అళహరి హరిప్రసాద్, జాగర్లమూడి శివకుమారి, కోట అంజమ్మ, శివానందరెడ్డి, తమ్మన శ్రీనివాసరావు, గుంజి హనుమంతరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తల్లి తండ్రులను స్మరించు కుంటూ వారి జ్ఞాపకార్థం వృద్ధులకు అన్నదానం చేయటం మంచి కార్యక్రమం అని, గుంజి హనుమంతరావుని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందిచారు.

## నేడు అమృతలూరులో మండల పబ్లిక్ గ్రీవెన్స్ సెల్



అమృతలూరు (భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అమృతలూరు లో బుధవారం ఉదయం గం 10 లకు స్థానిక ఆర్య వైశ్య కల్యాణ మండపం నందు పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం ఈ కార్యక్రమంలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొంటారన్నారు. కావున అమృత లూరు మండల పరిధిలోని ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని మీ సమస్యలు,అర్జీలు శాసనసభ్యులు వారికి తెలియజేసి పరిష్కరించుకోగలరని వారు తెలిపారు.

## సోలార్ ఎనర్జీ వినియోగంతోనే పర్యావరణం



నగరం, మేజర్‌న్యూస్ : సోలార్ ఎనర్జీ వినియోగంతోనే పర్యావరణాన్ని కాపాడుకోగలమని మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సేవ్ ఎనర్జీ ప్రోగ్రాంలో ఎనర్జీ క్లబ్ కన్వీనర్, ప్రధానోపాధ్యాయుడు కె. బదరీనారాయణ, క్లబ్ సెక్రటరీ జి. రమేష్‌లు అన్నారు. మంగళవారం పెద్దవరం గ్రామంలో శక్తిని వృధా చేయరాదని, పెట్రోలు, డీసెల్ వాడకం తగ్గించాలంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి సోలార్ ఎనర్జీ వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవయ్య, భాస్కరరావు, అనురాధ, లక్ష్మణరావు, కృష్ణారావు, అరుణ, పాఠశాల విద్యార్థులతోపాటు ఎంపీపీ మెయిన్ పాఠశాల విద్యార్తులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా విపత్తు స్పందన అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో బాపట్ల అగ్నిమాపక కేంద్ర కార్యాలయం చే(ఏప్రిల్ 14 నుండి 20 వరకు) నిర్వహించబడుతున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి అనే నినాదంతో రెండవ రోజు పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, సినిమా హాల్, ప్రధాన కూడలిలో కరపత్రాలు పంచుతూ అగ్ని ప్రమాదాలు జరుగు కారణాలు నివారణ పద్ధతు లు ప్రమాద సంఘటనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి నీటితో అగ్నిని ఆర్పే విధానం ప్రజలకు ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు బాపట్ల అగ్నిమాపక కేంద్ర అధికారి వై వెంకటేశ్వరరావు, సిబ్బంది.

## సేవాస్ఫూర్తి కమిటి ఆధ్వర్యంలో 70 వేలు సాయం



అద్దంకి, మేజర్‌న్యూస్: సేవాస్ఫూర్తి కమిటి (ఎస్ ఎస్ సి 1989-90 బ్యాచ్) ఆధ్వర్యంలో బాలుడు చికిత్స కోసం 70 వేలు సహాయం అందించారు. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం చిన్నఉల్లగల్లు గ్రామానికి చెందిన 10 సంవత్సరాల బాలుడు తప్పేట యాయిత్య కిడ్నీ, లివర్, యూరినల్ సమస్యతో గత 3 సంవత్సరాల నుండి బాధపడుతూ చికిత్స పొందుతూ ఆర్థికంగా క్రుంగిపోయారు. తన తల్లి దండ్రులు చిన్న, రాజమ్మ లు సేవాస్ఫూర్తి కమిటీ మిత్రుడైన అఊరులోని స్కూల్ లో టీచర్ గా పనిచేస్తున్న బత్తుల పురుషోత్తం ను సాయం చేయమని సంప్రదించగా కమిటీ మిత్రులు అందరూ వెంటనే స్పందించి 70,500 సమ కుర్చీ మంగళవారం పట్టణం లోని గీతమందిర్ లో ఆ పిల్లవాడికి వారి తల్లిదండ్రుల సమక్షంలో అందించి జాగ్రత్తగా చికిత్స చేయించమని అందించారు. అలాగే విషయం చెప్పిన వెంటనే పెద్ద మనసుతో స్పందించిన బ్యాచ్ మిత్రులు అందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు . కార్యక్రమంలో సేవాస్ఫూర్తి కమిటీ ప్రధాన కార్యదర్శి జ్యోతి రమేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ నేరల శ్రీనివాసరావు, కార్యక్రమ కారకులు బత్తుల పురుషోత్తం, జాయింట్ సెక్రెటరీ ధర్మవ రపు వెంకటరావు, ట్రెజరర్ కొత్త శ్రీమన్నా రాయణ, సభ్యులు కుందా బాలాజీ, గార్లపాటి మురళీకృష్ణ, ఘంటసాల శ్రీనివాసరావు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, జవ్వాజి సత్యనా రాయణ, బెల్లం రాజేష్ తదితరులు ఉన్నారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న మురళీమోహన్




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుఱ్ఱం మురళీమోహన్‌కు డాక్టర్ ప్రధానం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా సోమవారం హైదరాబాదు లో సమాజ సేవ చేస్తున్న వారికి,ప్రపంచ శాంతి కోసం పాటుపడే వారికి, మానవ హక్కుల కోసం పోరాడే వారికి మనం ఫౌండేషన్(నీతి అయోగ్ ఆమోదం పొందిన సంస్థ) ఆధ్వర్యంలో వెల్లటూరులో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేయుచున్న గుఱ్ఱం మురళీమోహన్ కు గౌరవ డాక్టరేట్ ను డాక్టర్ ఆఫ్ హ్యూమానిటీ అనే విభాగములో హైదరాబాదులో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సిటీ కల్చర్ కళావేదికలో అంది ంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల్ చేతుల మీదుగా అందుకోవడం మురళీమోహన్ కు అవార్డును ప్రధానం చేయటం జరిగింద న్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుడిగా విద్యా ర్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో కృష్ణానది వరదల సమయంలో విద్యార్థిని, విద్యార్థులకు చేసిన సేవలుకు గుర్తింపుగా, సంఘ నాయకుడిగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు చేసిన సేవలకు గుర్తింపుగా భారత్ సేవా రత్నజాతీయ అవార్డును 2025 ను ఇవ్వడంజరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ చైర్మన్ కె చక్రవర్తి, దైవాజ్ఞ శర్మ సరస్వతి,శ్రీరామ్ మూర్తి, త్రినాధరావు,శ్రీపాద సుబ్బరాజు,కె అర్చన, డాక్టర్ శివ లీల తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

అద్దంకి, మేజర్‌న్యూస్: 90 రోజుల పాటు జరిగే ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమం పట్టణంలోని సంజీవ్ నగర్ సచివాలయం వద్ద బుధవారం నుంచి ప్రారంభమవుతుందని ఎంపీడీవో బి సింగయ్య అన్నారు. అద్దంకి మండల ంలోని 26 గ్రామ పంచాయితీల నుండి 249 మంది వారి పేర్లు నమోదు చేసుకున్నారనీ తెలి పారు. అందులో నుండి 144మందికి మొదటి విడతగా రెండు బ్యాచ్ లలో ఈ శిక్షణా కార్యక్ర మం జరుగుతుందన్నారు. 90 రోజుల పాటు ఉద యం బ్యాచ్‌లో 72 మందికి మధ్యాహ్నం బ్యాచ్‌లో 72 మందికి ఉచితంగా శిక్షణ ఇవ్వబ డు ఓతుం దన్నారు. కనీసం 80% బయోమెట్రిక్ హాజరు నమో ఓదుపరచి శిక్షణకు హాజరైన వారికి ఉచిత ంగా కుట్టు మిషన్ ప్రభుత్వం వారిచే అందిం చబడుతుం దని ఎంపీడీవో తెలిపారు. అద్దంకి పురపాలక పరిధిలో చిన్న గానుగ పాలెం సచివా లయం వద్ద ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగ తులు బుధవారం ఉదయం 11 గంటలకు ప్రారం భ మవుతాయని కమిషనర్ రవీంద్ర తెలిపారు.



## ప్రాధాన్యత స్థానాలకు బదిలీ చేయాలి

### - తాండ్ర సాంబశివరావు

బాపట్ల మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న మాజీ సైనికులకు, సైనికుల కుటుంబీకుల ఉద్యోగ బదిలీల విషయంలో వారి ప్రాధాన్యత కింద హెూమ్ స్టేషన్ కు దగ్గరగా బదిలీలు చేపట్టాలి అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రిఫరెంషియల్ కేటగిరి ప్రకారం తీసుకోకుండా సాదారణ బదిలీలుగా మాజీ సైనికులను, సైనికుల భార్యలను పరిగ ణిస్తే, బోర్డర్లలో విధులు నిర్వహిస్తున్న సైనికుడు దూరంగా ఉండటం ఇంటికి దగ్గరగా ఉండవలసిన సైనికుని భార్య కూడా దూరంగా బదిలీ అవ్వటం వలన సైనికుల కుటుం బాలలో అనేక సమస్యలు తలెత్తుతాయి అంతే కాకుండా ఉపాధ్యాయులుగా ఉన్న మాజీ సైనికులు సైన్యంలో ఉన్న ప్పుడు కుటుంబానికి దూరంగా ఉంటారు, ఇప్పుడు కూడా కుటుంబానికి దూరంగా బదిలీలు చేయడం వలన తన జీవి తాంతం కుటుంబానికి దూరంగా ఉండవ లసి వస్తుంది కనుక విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ , ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద మనసు తో ఆలోచించి ఉపాధ్యాయులు గా బాధ్యతలు నిర్వహిస్తున్న మాజీ సైనికు లకు, సైనికుల కుటుంబ సభ్యులకు బదిలీల విషయంలో ప్రిఫరెంషియల్ కేటగిరి కింద మాత్రమే బదిలీ లు చేయాలి అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కోరారు.

## మట్టి నమూనా పరీక్షల ద్వారా లోపాల నిర్మూలన



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవడం ద్వారా భూమిలో ఉన్న సూక్ష్మధాతు లోపాలను గుర్తించి సవరించు కునే అవకాశం ఉంటుందని బాపట్ల జిల్లా రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి సయ్యద్ హక్తర్ హుస్సేన్ తెలియజేశారు. మంగళవారం మండలంలోని కుచ్చుళ్ళపాడు గ్రామంలో భూసార పరీక్షలకు మట్టి నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా రైతులతో హుస్సేన్ మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా భూములలో ఉన్న జింకు, ఇనుప ధాతు,నత్రజని లోపాలను గుర్తించి వాటిని సవరించుకునే ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సునీత,ఏ ఈ ఓ జీవమణి, రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు సబ్సిడీ రుణాలు అందించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల కింద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు

## బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశం

అందించాలని నిర్ణయించిన నేపథ్యంలో బ్యాంకు లకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసి ఎస్సి పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, బ్యాంకర్లను కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్సి కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఎస్సి యాక్షన్ ప్లాన్ 2025-26 కింద ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం అమలుపై ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తుల ఆర్థిక సాధికారతను పెంచి, స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి ఎస్సి యాక్షన్ ప్లాన్ 2025-26ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించబడిందన్నారు. మొత్తం 54.60 కోట్ల రూపాయలతో జిల్లాకు 1,305 యూనిట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందులో 21.58 కోట్ల రూపాయలు సబ్సిడీ కాగ, 30.29 కోట్ల రూపాయలు బ్యాంకు రుణమని, మిగిలిన మొత్తం లబ్దిదారులు కట్టాల్సివుంటుందన్నారు. ఎస్సి యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి ఆన్లైన్లో సైట్ ఓపెన్ కావడం జరిగిందని, ఈనెల 14వ తేదీ నుంచి మే నెల 13వ తేదీ వరకు నెల రోజుల పాటు ఆన్లైన్లో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో ఎస్సి కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్,ఎల్.డి.ఎం రమేష్, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## బంగారు బాల్యం కార్యక్రమం విజయవంతం చేయాలి: ఎంఈఓ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: బంగారు బాల్యం కార్యక్రమం విజయవంతం చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్ర వదన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో ఎంవి రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులందరినీ పాఠశాలలో చేర్పించాలన్నారు. సచివాలయంలోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ అంగన్వాడి కార్యకర్తలు సహకారంతో ఉపాధ్యాయులు అందరూ అన్ని గ్రామాల్లో నిర్వహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు భారతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కంభం, మేజర్‌న్యూస్: షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో 134వ అంబేద్కర్ జయంతి కందులాపురం సెంటర్లో అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కంభం మండల ఎమ్మార్వో కిరణ్ కుమార్, ఎంపీపీ తులసమ్మ, ఎంపీడీవో వీరభద్రాచారి, కందులాపురం సర్పంచ్ రజిని, కంభం డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, రిటైర్డ్ సిటిఓ ప్రసాద్, కె.హవి లారాణి, కే.అజిత్ కుమార్, ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతి కేకును కట్ చేసి ముఖ్య అతిథులుగా వచ్చిన అధికారులు అంబేద్కర్ గురించి వివరించారు. కంభం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. జంగంగుంట్ల ఎస్సీ పాలెంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మెడికల్ క్యాంపులో చెన్నకేశవరావు ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు.

## వద్దిమడుగు ఎంపిటిసి చక్కెర వెలిగొండయ్యను పరామర్శించిన సర్పంచులు, నాయకులు



కొనకనమిట్ల మేజర్ న్యూస్: ఏప్రిల్ 15 ఒంగోలు అరుణ రెడ్డి హాస్పిటల్ లో శస్త్రచికిత్స చేయించుకొన్న వద్దిమడుగు ఎంపీటీసీ చెక్కర వెలుగొండయ్యను మంగళవారం సర్పంచులు, నాయకులు పరమర్శించారు. వెలిగండ్ల, మంగాపురం, మునగపాడు గనివానిపాడు సర్పంచ్లు పాతకోట వెంకటరెడ్డి, బేతా ప్రకాశ్ రెడ్డి, పార్లపల్లి సిద్ధాభి నబి, పాలూరి లక్ష్మి వెంకటేశ్వర్లు, నాయకులు నాగార్జున రెడ్డి శివారెడ్డి లు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.

## 17న విప్లవ మూర్తి సత్యమూర్తి 13వ స్మారక కార్యక్రమాన్ని జరపాలి: నీలం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నీల్, లాల్ విప్లవ మూర్తి, పీపుల్స్ వార్ వ్యవస్థాపకుడు కేజీ సత్యమూర్తి స్మారక సభ ఈనెల 17న దళిత బహుజనులు జరుపుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నేలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. కుల పీడనకు వ్యతిరేకంగా అగ్రకుల అరాచకాల కు భూస్వామ్య పెట్టుబడిదారి దోపిడి విధానాలను నిరసిస్తూ దళితుడైన కేజీ సత్యమూర్తి పీపుల్స్ వార్ నక్సలైట్ పార్టీని స్థాపించిన వారిలో ఒకరన్నారు. ఉపాధ్యాయ వృత్తి లో నుంచి ఈ దేశంలో వేళ్ళునుకున్న బూర్జువ ఫ్యూడల్ రాజకీయ నిరంకుశ విధానాలపై వర్గ పోరాటమే మార్గమని నమ్మి ఆచరించిన వాడు కేజీ సత్యమూర్తి అన్నారు. ఈ నెల 17న ప్రతి గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద సత్యమూర్తి అలియాస్ శివసాగర్ స్మారక సభలు నిర్వహించాలని ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు పిలుపునిచ్చారు.

## నగర పంచాయతీ అధికారులు నీటీ వృధాను అరికట్టాలి

-పట్టణ టిడిపి అధ్యక్షులు కుద్దూస్



పొదిలి, మేజర్ న్యూస్: పొదిలి నగర పంచాయతీలోని పలు ప్రాంతాలలో సాగర్ నీరు వృధాగా పోతుందని, వృధాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని పట్టణ టిడిపి అధ్యక్షులు ముల్లా కుద్దూస్ అధికారులు కోరారు.నేతపాలెంలో పైపులకు డమ్మీలు లేకపోవడంతో నీళ్లు వృధాగా పోవడమే కాక తూర్పుపాలేనికి నీళ్లు పోవడం లేదన్నారు.ఆయా ప్రాంతాలను పరిశీలించారు. అదేవిదంగా ప్రజలు కూడ రానున్న ఎండాకాలంలో నీటి కోసం ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా ఉండాలంటే త్రాగు నీరు వృధాగా పోకుండా చూడాలని కోరారు. వీరితోపాటు పెద్ద చెరువు నీటి సంఘం అధ్యక్షులు షేక్ మస్తాన్వలి, ముల్లా జిలాని తదితరులు పాల్గొన్నారు.

## తల్లి, బిడ్డకు పౌష్టికాహారం అందించాలి: సిడిపివో

33వ డివిజన్ అంగన్‌వాడీ కార్యకర్తలతో 'పోషన్ పక్కవాడ'



ఒంగోలు, మేజర్‌న్యూస్ :తల్లి బిడ్డ వెయ్యి రోజుల ప్రణాళికతో ముందుకు సాగితే ఆరోగ్యవంతంగా ఉంటారని సిడిపిఓ కెవిపి రాజకుమారి అన్నారు. నగరంలోని 33వ డివిజన్‌లో అంగన్వాడి కార్యకర్తలతో పోషన్ పక్కవాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ ఎనిమిదో తేదీ నుండి 22వ తేదీ వరకు పోషణ్ పక్కవాడ పక్షోత్సవా కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతిరోజు ఒక ప్రాంతంలో అంగన్వాడీ కార్యకర్తల అవగాహన కార్యక్రమం చేపడుతున్నామని అందులో భాగంగా ఈ ప్రాంతంలోని అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించి తద్వారా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే బాలింతలకు గర్భవతులకు చిన్నారులకు పౌష్టిక విలువలపై అవగాహన పెంచేందుకు ఉపయోగపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత, అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు పాల్గొన్నారు.

## కోవూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మండలం కోవూరు గ్రామంలో ప్రపంచ మేధావి, ఆర్థికవేత్త, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామానికి చెందిన నాదెండ్ల వెంకట రమణయ్య హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేచి, ఘనంగా నివాళులర్పించినారు, కార్యక్రమంలో గ్రామానికి చెందిన పల్నాటి చిన హనుమంతరావు, నల్లపు మధు, పొంతగాని వెంకటేశ్వర్లు, గుడిపూడి రాములు, సాదు సుందర్రావు, పొంతగాని మాలకొండయ్య, నేలకూరి మాల్యాద్రి, లేటి మాల్యాద్రి, నాకినేని ఆశ్చర్యం, తదితరులు పాల్గొన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించి, గ్రామంలోనే మహిళలు, పురుషులు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినారు.

## నరవ, బయనపల్లె యూపి స్కూల్‌ను తనిఖీ



గిద్దలూరు, మేజర్ న్యూస్: మండలంలోని మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాల, నరవ బయనపల్లె ను గిద్దలూరు మండల విద్యాశాఖాధికారి-2 నాగభూషణ్ రెడ్డి సంద ర్శించి, 6, 7 తరగతులు పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరిక్షించడం జరిగినది. అలాగే మధ్యాహ్న భోజన వంటశాలను, మరుగుదొడ్లను పరిశీలించడం జరిగినది. సంతృప్తిని వ్యక్తపరచడం జరిగింది.

## చిన్నరావిపాడు పాఠశాలకు టేబుల్స్, కుర్చీలు, వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

చీమకుర్తి, మేజర్ న్యూస్: మండలంలోని చిన్నరావిపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఏపీ గ్రానైట్ మిడ్ వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పాఠశాలకు టేబుల్స్ కుర్చీలు వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడ్ వెస్ట్ పిఓ శివప్రసాద్ రెడ్డి, అంబటి శ్రీనివాసరావు, వీఆర్వో రామారావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






## విశేషాలంకరణలో శ్రీకామాక్షి చంద్రమౌళీశ్వరస్వామి


సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని అతిపురాతన చరిత్ర కలిగిన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారిని అమ్మవారిని విశేష అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం పూజలుచేసి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వైభవంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం



అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండలోని అయ్యప్ప స్వామి ఆలయ 13వ వార్షికోత్సవం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి నేతృత్వంలో బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పంచా మృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలన్నియూ ఆలయ అర్చకులు సూర్య మాల కొండమాచార్యులు జరిపించారు. భజన కార్యక్రమం అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో చెన్నుపాటి వీరాంజనేయులు, దామా హనుమంతరావు, కన్నెబోయిన బాల వీరయ్య, గుంజి కోటేశ్వరరావు, కాకాని వీరాంజనేయులు వల్లెపు వెంకటేశ్వర్లు, వాసు గురుస్వామి, తిరుపతి రెడ్డి గురుస్వామి, రామలింగేశ్వర రావు, అంజయ్య, నాగేంద్ర స్వామి, బాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అనురాధను అభినందించిన మంత్రి రవినాయుడు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: నేపాల్ లో ఫిబ్రవరి లో జరిగిన ఏషియన్ షూటింగ్ బాల్ లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన చింతాయపాలెం హైస్కూల్ క్రీడాకా రిణి పిట్టు అనురాధ రెడ్డిని విజయవాడ మున్సిపల్ స్టేడియంలో క్రీడల మంత్రి రవి నాయుడు అభినందించారు. భవిషత్ లో ఇంకా మంచి మెడల్స్ సాధించాలని ఆశీర్వదించారు.క్రీడాకారిణిని అనురాధరెడ్డి తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా షూటింగ్ బాల్ జాయింట్ సెక్రటరీ చీరాల నిర్మల,పిడి ఎం.గోపి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# దాహార్తి సమస్య తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు

## ఎమ్మెల్యే మాలకొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలో వివిధ పనులు నిమిత్తం వచ్చిపోయే ప్రజల వేసవి దాహర్తి సమస్య లేకుండా చేయాలనే సంకల్పంతో చలివేంద్రాలను ఏర్పాటు చేశామని చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్య అన్నారు. చీరాల పురపాలక సంఘం పరిధిలోని మునిసిపల్ ఆఫీస్, మసీద్ సెంటర్, గడియార స్తంభం సెంటర్, రైల్వే స్టేషన్ నందు చలివేంద్రములు ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో గొంతు ఎండిపోతుంటుంది. అందుకే చుక్క నీటి కోసం అల్లాడిపోతుంటాం. ఇక రోడ్డుపైకి వస్తే మండుటెటండంలో దాహర్తి వేస్తూ ఉంటుంది. అందుకని సామాన్య ప్రజలకు, పాదచారులకు, వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని అందరి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు దీన్ని ప్రజలు సద్వినియెగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, చీరాల మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రసీద్, మున్సిపల్ సిబ్బంది, వివిధ అధికారులు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సంధ్యారాణిని కలసిన యూనియన్ ప్రతినిధులు



అద్దంకి, మేజర్‌న్యూస్: స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని తెలుగు నాడు అంగన్వాడి ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు బుధవారం కలిసి అంగన్వాడి సమస్యల గురించి వినతిపత్రం అందించడం జరిగింది. ప్రధాన సమస్యలైన కొత్తగా జనరేట్ చేసిన యాప్ లో సమస్యలపై క్షుణ్ణంగా వివరించారు. అదేవిధంగా సంక్షేమ పథకాల అమలు గురించి మరియు మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలు గా మార్పు చేసే విషయం గురించి చర్చించి త్వరితగతిన సమస్యలను పరిష్కారం చేయాల్సిందిగాను, మే నెల మొత్తం వేసవి సెలవులు ఇప్పించాలని కోరారు. యాప్ ల పని భారం తగ్గిస్తామని, సరిగ్గా వర్క్ చేయడానికి కొత్త సెల్ ఫోన్లు కొనబోతున్నామని త్వరలో వాటిని అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఆచంట సునీత, రాష్ట్ర అధ్యక్షురాలు గద్దం అనంతలక్ష్మి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొల్లి లక్ష్మీ నరసమ్మ, రాష్ట్ర ట్రెజరర్ కొడాలి హేమలత, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బండారు కళ్యాణి ఉన్నారు.

## ఎస్సీ కుటుంబాల అభివృద్ధికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో, గిద్దలూరు నియోజకవర్గంలోని గిద్దలూరు, రాచర్ల, బేస్తవారిపేట, కంభం, అర్ధవీడు, కొమరోలు మండలాలకు చెందిన ఎస్సీ వర్గానికి చెందిన 17 ఎస్‌హెచ్‌జి మహిళలకు పియంఎజెఎవై పథకం క్రింద రూ. 21 లక్షల రుణాన్ని మంజూరు చేశారు. ఈ నిధులను సెర్ఫ్ ఉన్నతి, ఎపిఎస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మెగా చెక్ రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. శాసనసభ్యుల వారు మాటాడుతూ ఈ పథకం ద్వారా కిరాణ షాప్, సెంట్రింగ్, బట్టల వ్యాపారం, టెంట్ హౌస్, పెయింటింగ్ షాప్, రైస్ వ్యాపారం వంటి జీవనోపాధి కార్యకలాపాలకు రుణాలు మంజూరు చేశారని, పియంఎజెఎవై పథకం ప్రకారం లబ్ధిదారుల వాటా 10శాతం, ఎస్సీ కార్పొరేషన్ నుండి 50శాతం అంటే రూ.50వేలు సబ్సిడీగా, మిగతా మొత్తం 'ఉన్నతి పథకం క్రింద వడ్డీ రహిత రుణంగా అందుతుందని, ప్రభుత్వం అందజేస్తున్న ఈ రుణాలతో ఎస్‌హెచ్‌జి మహిళలు వివిధ రంగాల్లో స్వయం ఉపాధి మార్గాలను ఏర్పరచుకొని, తమ కుటుంబాలను ఆర్థికంగా స్థిరపరుచుకునే అవకాశాన్ని పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు క్లస్టర్ ఎపి లక్ష్మి రెడ్డి, ఎయంసి చైర్మన్ బాలయ్య, కంభం మండల జడ్పిటిసి శ్రీను, గిద్దలూరు టిడిపి అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, కొమరోలు నాయకులు సంజీవ రెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, గిద్దలూరు డిఆర్‌డిఎ వెలుగు క్లస్టర్ పరిధిలోని ఆరు మండలాల ఎపియం నరేష్, రమేష్, రఘు, రామయోగయ్య, గంగాధర్, క్లస్టర్ ఎల్‌సి సిసిలు, విఓఎలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## 'కోన'కు ఘన స్వాగతం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త మాజీ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి జపాన్ పర్యటనలో ఉండగా వైఎస్ ఆర్సీపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ అడ్వైజరీ కమిటీ లో మెంబర్ గా స్థానం కల్పించారు. విదేశీ పర్యటన ముగించుకుని బాపట్ల కు తిరిగి వచ్చిన సందర్భంగా రైల్వే స్టేషన్ లో వైయస్సార్సీపి బాపట్ల నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పెద్ద ఎత్తున చేరుకొని టపాసులతో పూలదండలతో కోనకు మంగళవారం సాయంత్రం ఘన స్వాగతం పలికారు.



## కళావేదికను ప్రారంభించిన ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ కొత్తపేటలోని ప్రసాద్ నగరం ప్రాథమిక పాఠశాల వద్ద నూతనంగా నిర్మించిన యార్లగడ్డ శ్రీహరి కళావేదికను ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రారంభించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సాయం చేయడం అభినందనీయమన్నారు. ఎంపీడీవో రాజేష్, నిర్వహణ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## నీలకంఠంను కలసిన అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విజయవాడ నుంచి కర్నూల్‌కి బయలుదేరి వెళ్తూ గిద్దలూరు టౌన్‌లో టీ తాగుతూ ఆప్యాయంగా పలకరించిన కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నీలకంఠంని మర్యాదపూర్వకంగా జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ కలిశారు. ఈ కార్యక్రమంలో కొప్పురప్పు నాగేశ్వరావు టౌన్ ఉపాధ్యక్షులు శాలువాతో సన్మానించడం జరిగింది.

## శ్రీరమ టైప్ ఇనిస్టిట్యూట్‌కు స్టేట్ ఫస్ట్ ర్యాంకు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ రమ టైపు ఇన్స్టిట్యూట్ విద్యార్థినికి స్టేట్ ఫస్ట్ ర్యాంకు వచ్చింది. ఏపీ సాంకేతిక విద్యా శిక్షణ మండల నిర్వహించిన తెలుగు టైపు రైటింగ్ టెక్నికల్ పరీక్షల్లో, షేక్ ఉజ్మాకు రాష్ట్రంలో మొదటి ర్యాంకు వచ్చింది అని ప్రిన్సిపల్ ఎస్.సుబ్బారెడ్డి తెలిపారు. 2024 సెప్టెంబర్‌లో జరిగిన పరీక్షల్లో ఉజ్మాకు మొదటి ర్యాంకు వచ్చింది. ఏపిటిఎస్ఐఏ వారు ఫలితాలలో మొదటి ర్యాంకుసాధించిన ఉజ్మా కు పతకం, సర్టిఫికేట్, మెమొంటోను బహుకరించారు. ఈ బహుమతులను ఉజ్మాకు ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ఉద్యోగుల కనిగిరి తాలూకా అధ్యక్షులు తమ్మినేని పెద్దిరెడ్డి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉజ్మాను, ప్రిన్సిపల్ సుబ్బారెడ్డిని పలువురు అభినందించారు.

## నెమలిగుండ్ల రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు




రాచర్ల, మేజర్‌న్యూస్: మండలం, జేపీ చెరువు పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఐదు రోజుల పాటు కనుల పండుగగా జరిగాయి. కనివిని ఎరుగని రీతిలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీతం, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కనుల పండుగగా నిర్వహించారు. చివరి రోజు అయిన ఐదవ రోజు నిర్వహించిన స్వామి వారి చక్ర స్నానంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని స్వామి వారికీ నిర్వహించిన చక్ర స్నానం కార్యక్రమలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

# బడిఈడు పిల్లలు నూటికి నూరుశాతం బడిలోనే ఉండాలి:కలెక్టర్







చీమకుర్తి, మేజర్‌న్యూస్: బడి ఈడు పిల్లలు నూటికి నూరుశాతం బడిలోనే వుండాలని, అందు కనుగుణంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి మండలం, పి.నాయుడుపాలెం గ్రామ సచివాలయంలో ఎన్రోల్మెంట్‌డ్రైవ్, ట్రాన్సిషన్, డ్రాప్ అవుట్స్‌కి సంబంధించి విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో జిల్లాకలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొని, మండలంలో ఎన్రోల్మెంట్, డ్రాప్ అవుట్స్ వివరాలను పాఠశాలల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో అనేక సంస్కరణలు తీసుకు రావడం జరిగిందన్నారు. జిల్లాలో బడిఈడు పిల్లలు నూటికి నూరుశాతం బడిలోనే వుండాలని, అందు కనుగుణంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్, ట్రాన్సిషన్, డ్రాప్ అవుట్స్‌కి సంబంధించి మండల స్థాయి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలకు అవగాహన కల్పించడం, విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములు చేసి ఎన్రోల్మెంట్ శాతం పెరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లాకలెక్టర్, అధికారులను ఆదేశించారు. 5సంవత్సరాలు నిండిన అంగన్ వాడి పిల్లలందరినీ 1వతరగతి నందు చేర్పించడం, దిగువ తరగతి నుండి ఎగువ తరగతికి ప్రమోషన్ చేయడం, డ్రాప్‌అవుట్ అయి బడి మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించడం తదితర విషయాలపై అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. దీనికి గాను విద్యా శాఖ, కార్మిక శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ తయారు చేయువిధానంను ఐసిడిఎస్ సిబ్బంది డెమో చేయగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్, మండల విద్యా శాఖాధికారులు, ఐసిడిఎస్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో జరుగుచున్న వాట్సప్ గవర్నెన్స్ అవగాహన కార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ తమీమ్ పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో కలసి జిల్లా కలెక్టర్ స్వయంగా పి.అనిత ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం 'మనమిత్ర' పేరుతో ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ ముఖ్య ఉద్దేశ్యంను దాని వలన కలుగు లాభాలను స్వయంగా వివరించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల ఆరోగ్య పరిస్థితుల పరిశీలన



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: వలస కార్మికుల ఆరోగ్య పరిస్థితులను సమీక్షించి వారికి కావలసినటువంటి వైద్య సేవలను తక్షణమే అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం ఆలూరు గ్రామంలోని ఆర్.ఆర్.కాలనీకి ఇటీవల వలసపై వచ్చిన వలస కార్మికులను సందర్శించి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను గురించి వివరణ సేకరించడమైనది వారికీ ఆరోగ్యపరముగా అందవలసిన అన్ని ఆరోగ్యసేవలను సకాలములో అందించవలసినదిగా కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి అదేశించడమైనది. ఆర్.ఆర్.కాలనీలోని వలస కార్మికులకు మధుమేహ, రక్తపోటు పరీక్షలు హెచ్.బి.పరీక్షలను నిర్వహించారు. కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది ద్వారా అవసరమైన వారికి మందులు సరఫరా చేయడం అయినది. ఆధార్ కార్డు లేనివలస కార్మికులకు సంబంధిత సచివాలయ సిబ్బందితో మాటలాడి వారి ఆధార్‌కార్డ్ ఇప్పించునట్లుగా ఆదేశించారు. వారి ఆరోగ్య పర్యవేక్షణకు ఆ ఉప కేంద్ర పరిధిలోని ఏ.యన్.యమ్, యమ్.యల్.హెచ్.పి., ఆషాలకు తగు ఆదేశములను జారీ చేసి కాలానుగుణముగా వలస కార్మికులకు సంక్రమించు అంటువ్యాధులపై తగు అవగాహనా కల్పించి అవసరమైన ముందుస్తూ వైద్య సేవలు అందించవలసినదిగా ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో ప్రతి నెల జరుగు యఫ్.డి.పి. కార్యక్రమము నెలలో ఒకరోజు ఆర్.ఆర్.కాలనీ నందు నిర్వహించి వలస కార్మికులకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు, చికిత్యలు అందించవలసినదిగా అదేశించారు. అత్యవసరమైన కేసులను సమీపములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు కానీ సామజిక ఆరోగ్య కేంద్రమునకు కానీ 108 వాహనము ద్వారా తరలించి సకాలములో సత్వర వైద్య సేవలు అందించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్.డి.పి. ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రావణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి, డాక్టర్ చంద్రశేఖర్‌ల చేతుల మీదుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం ద్వారా వారి ఆరోగ్యాన్ని వారి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి బలంగా ఉండటానికి అవకాశం కల్పిస్తున్నందున అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం కేంద్రానికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసి సిబ్బందితో కలిసి వీధుల వెంట ర్యాలీని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.




## బంగారు బాల్యంపై అధికారులతో ఎంపిడివో శ్రీకృష్ణ సమీక్ష



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల పరిషత్తు కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి 1, 2, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మండల తహసిల్దార్ సిబ్బంది సిఆర్‌పిలతో బంగారు బాల్యం కార్యక్రమం విషయమై సమీక్ష ఎంపీడీవో శ్రీకృష్ణ అధ్యక్షతన జరిగింది. మంగళవారం మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల యందు చేర్చునట్లుగా క్యాంపెయిన్ నిర్వహించుట, 1 నుండి 9వ తరగతి వరకు ప్రస్తుతము చదువుతున్న తరగతి నుండి పై స్థాయికి ప్రమోట్ చేయుట, ప్రతి సిఆర్‌పి పది పాఠశాలలను ఎంపిక చేసుకొని సదరు పాఠశాలల యందు ఆధార్ కార్డులు లేని విద్యార్థులను గుర్తించి, ఆ సమాచారము ఎంఈఓలకు అందజేయుట వంటి విషయంలపై సమీక్షించటం జరిగింది. ఈ విషయంలో ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ కార్డులు వెంటనే క్యాంపులు పెట్టించి ఇప్పించుట, బర్త్ సర్టిఫికెట్లు లేనివారికి వెంటనే సదరు సమాచారము తీసుకొని తహసిల్దారి కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ సమావేశం నందు ఎంపీడీవో పి.శ్రీ కృష్ణ, ఈవోఆర్డి వేణు, మండల విద్యాశాఖ అధికారులు తులసి కుమారి, పద్మావతి, అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన తహశీల్దార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు ముస్లిం మైనారిటీ కాలనీ సమీపంలో సర్వేనెంబర్ 215/3 నందు 2.65 సెంట్లు భూమికి సంబంధించి వివాదాస్పదంగా ఉన్న స్థలాన్ని మంగళవారం మండల తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి పరిశీలించారు. స్థలానికి సంభందించి గతంలో ఇంటిపట్టాలు మంజూరు చేశారని సర్వేచేసి రికార్డులపరంగా ఉన్న లబ్ధిదారులకు కేటాయించాలని రెవెన్యూ అధికారులకు మైనార్టీ వర్గాలు పిర్యాదు చేయగా మైనారిటీలలో ఇరువర్గాల మధ్య ఘర్షణలు జరుగుతుండటం పోలీసుస్టేషనులో కేసులు నమోదు కావడం పలుమార్లు వాయిదా పడటం వలన మంగళవారం తహశీల్దార్ స్థానిక యస్ఐ సుమన్,రెవెన్యూ, పోలీసు సిబ్బందితో వెళ్ళి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వభూమికి సంభందించి రికార్డులను పరిశీలిస్తున్నట్లు గతంలో పట్టాలు ఇచ్చి ఉన్నట్లయితే లబ్ధిదారులు తమ పట్టాలను తీసుకురావాలని రికార్డులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఇరువర్గాల మైనారిటీ నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా యస్ఐ ఇరువర్గాల ముస్లిం మైనారిటీ నాయకులతో రెండు, మూడు రోజుల్లో తగిన ఆధారాలు చూపించాలని లేనిపక్షంలో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని వ్యక్తిగత కక్షలతో ఘర్షణ వాతావరణం సృష్టిస్తే తగిన చర్యలు తీసుకుంటామని మైనారిటీనేతలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి, యస్ఐ సుమన్, వీఆర్వో తిరపతయ్య, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, మైనారిటీ నాయకులు, స్థానికులు ఉన్నారు.

## అనుమతి లేకుండా బాణాసంచా విక్రయిస్తే చర్యలు : డీఎస్పీ



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే అట్టి వారిపై కఠినచర్యలు తీసుకుంటామని కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు మంగళవారం కనిగిరి నియోజకవర్గంలోని బాణాసంచా గోడౌన్లు, ఫ్యాన్సీ దుకాణాలలో పోలీసు సిబ్బందితో కలిసి డిఎస్పీ తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేకుండా పరిమితికి మించి బాణాసంచా నిల్వ ఉంచినా అమ్మినా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే లైసెన్సు దారుని మీద కేసు పెట్టడంతోపాటు షాప్ లైసెన్సు రద్దు చేయిస్తామని తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో 'భారత్ స్కౌట్ అండ్ గైడ్స్' యూనిట్ దీక్షా ప్రమాణ్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మంగళవారం 'భారత్‌స్కౌట్ అండ్ గైడ్స్' యూనిట్ దీక్షా ప్రమాణ్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.అనసూయదేవి అధ్యక్షతన జరిగిన దీక్షా ప్రమాణ్ కార్యక్రమంనకు ప్రత్యేక ఆహ్వానితులుగా యస్.యం.సి చైర్మన్ షేక్ ఖాదర్‌వలి హాజరయ్యారు. పాఠశాలకు చెందిన 16మంది బాలురుచే స్కౌట్స్ యూనిట్‌బీ 16మంది బాలికలచే గైడ్స్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. స్కౌట్ మాస్టర్‌గా వై.ఆంజనేయులు వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలస్టాప్‌సెక్రటరి వి.నాగమూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు కె.కిరణ్, కె.ఆవులయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# నేడు పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం-అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవ వేడుకలు కార్యక్రమం కనిగిరిలోని కందుకూరు రహదారిలో గల ఎంబిఆర్ కల్యాణ మండపంలో బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరు రోడ్డులో గల



ఎంబిఆర్ ఫంక్షన్ హాలులో ఆర్యవైశ్య నాయకులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు కనిగిరి ప్రాంతానికి చెందిన వాడు కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఆయన జయంతి ఉత్సవాలను కనిగిరిలో జరుపు కోవడం చాలా సంతోషంగా ఉంద న్నారు. జయంతి ఉత్సవాలలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వివిఆర్ మనోహరరావు, కొలిపర్తి మారుతీ కుమార్, ఐవి నారాయణ, కె.సురేష్, కె.సత్యనారా యణ, సద్దురు మూర్తి, ఎం.బాలిరెడ్డి తదితరులు ఉన్నారు.

## పోషణ్ పక్వాడాపై అవగాహన ర్యాలీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: తర్లుపాడు గ్రామంలో గల ఎస్‌సి పాలెంలో గల అంగన్వాడీ కేంద్రం వద్ద ఐసిడిఎస్ సూపర్ వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు, అంగన్వాడీ కార్యకర్తలు పోషకాహారం లభించే, విటమిన్లు, కలిగిన తృణదాన్యాలతో కలిగిన, ఆకు కూరలతో కలిగిన లడ్డు, పకోడీలు, బిస్కెట్స్ వంటివి ఆహారం తయారు చేసి పిల్లలకు, గర్భిణీలకు, అందజేసి ఇలాంటి ఆహారం తినాలని అవగాహన కల్పించారు. అనంతరం సూపర్ వైజర్ మాట్లాడుతూ పోషణ పక్వాడ కార్యక్రమం, మహిళలు, పిల్లల పోషకాహారాన్ని మెరుగుపరచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక కార్యక్రమం ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో జరుగుతుంది అని 15 రోజుల పాటు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం పిల్లలు, గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్ని అరికట్టడం, రక్తహీనతను తగ్గించడం మరియు తక్కువ బరువును నియంత్రించడం వంటి లక్ష్యాలను కలిగి ఉంటుందని తెలిపి అనంతరం అవగాహన ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ మాధవి, అంగన్వాడీ టీచర్స్ శ్రీధర పద్మావతి, భవనం సత్యనారాయణమ్మ, ఈర్ల నాశరమ్మ, పోలేబోయిన లలిత, పులుకూరి అచ్చమ్మ మహిళలు పాల్గొన్నారు.

## దారపనేని కొండబాబుకు శుభాకాంక్షలు వెల్లువ



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి యువ నాయకులు తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు కు జన్మదిన శుభాకాంక్షలు వెలువెత్తాయి. మంగళవారం కొండబాబు 41వ జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యక్షం గా, ఫోన్‌లో, సోషల్ మీడియాలో జన్మదిన శుభాకాంక్షలు వెలువెత్తాయి. ఆయురారోగ్యాలతో జీవించాలని కోరకుంటున్నట్లు సోషల్ మీడియాలో తెలిపారు. టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, పామూరు సూర్య రిపోర్టర్ ఉప్పుగండ్ల రమేష్, పువ్వాడి వెంకటేశ్వర్లు(బిల్డర్), అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, మలినేని శ్రీనివాసులు, దారపనేని మాధవరావు దయుండే శివ శంకర్, ఆరెకొండ హరిప్రసాద్ తదితరులు దారపనేని కొండబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




## ముత్యాల నరేష్‌ను సన్మానించిన గంగసాని

పామూరు, మేజర్‌న్యూస్: ఓం శ్రీ పరాశక్తి తల్లి ట్యూషన్ పాయింట్, కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ముత్యాల నరేష్ రెడ్డికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు వచ్చిన సందర్భంగా వైకాపా పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, గట్ల విజయం భాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ బాషా, అంబటి కొండారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు, షేక్ భారషరీఫ్, పోతుల రమేష్, నాయబ్ రసూల్, తుపాకుల ఆంజనేయరెడ్డి, చింతలపూడి మల్లికార్జున రెడ్డి, దండు నారాయణ రెడ్డి, మిత్తికాల బాలకృష్ణ, కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, వేముల రాంబాబు, గడ్డం వెంకట నారాయణ రెడ్డి, చింతం బాలిరెడ్డి, షేక్ కాలేషా, పాలేటి ప్రేమ్ కుమార్, షేక్ నాగూర్ బాషా తదితరులు తెలిపారు.

## కోవిలంపాడులో అంబేద్కర్ జయంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలోని కోవిలంపాడు గ్రామంలో గ్రామపెద్దలు, అంబేద్కర్ కమిటీ నిర్వాహ కులు, కెవిపియస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు,స్థానికులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య(సర్పంచ్), చెర్లోపల్లి సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, మండల సిపియం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, కెవిపియస్ నాయకులు, అంబేద్కర్ జయంతి కమిటీ నిర్వాహకులు, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవధాన్యాలు సాగుతోనే భూసారం పెంపుదల సాధ్యం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ విభాగం నుండి మండల స్థాయి సిబ్బంది 23 రకాల విత్తనాలు 30 క్వింటాల్‌తో పిఎండిఎస్ కిట్లు తయారు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్ట్ అధికారిని సుభాషిని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏపీడీయంపి ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ మాట్లాడుతూ వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతు ఈ విధమైన విత్తనాలతో సాగు చేసి భూసారాన్ని పెంచాలని తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయ చేసి భూమిని, మనుషుల ఆరోగ్యాన్ని కాపాడాలని రైతులను ఉద్దేశించి తెలియజేశారు. సుభాషిని మాట్లాడుతూ ప్రధాన పంట కన్నా ముందు ఈ విధంగా 20 రకాల విత్తనాలతో కిట్లు తయారుచేసి రైతులకు ఆర్‌ఎస్కేల ద్వారా అందుబాటులో ఉంచి నవధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్నామని ప్రకృతి వ్యవసాయం చేయడానికి ప్రతి రైతుని ఆహ్వానిస్తున్నామని రైతులు ఎక్కువ విస్తీర్ణంలో చేయడానికి ప్రోత్సహిస్తున్నామని ఈ సంవత్సరం గ్రామ సభ ర్యాలీలు ద్వారా కూడా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో ఫరూక్, ఏపిఎం హనుమంతరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ జె.ప్రభాకర్, ఇన్చార్జిలు ఎం.కోటయ్య, ఎం.వేణుగోపాల్, ఈ.నాగ సుభాషిణి, డి.యోగేశ్వరమ్మ, ఐసిఆర్పీలు పాల్గొన్నారు.

## జాబ్ కార్డుదారులకు ఉపాధి పనులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉపాధిహామీ పథకం జాబ్ కార్డు ఉన్న వారందరికీ పనులు కల్పించాలని ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ఉపాధిహామీ పథకం పను లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస రావు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు, యూని ట్ ఇంచార్జి మాదా శ్రీనివాసరావు మాట్లాడారు.ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో శ్రీనివాస రావు, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, యూనిట్ ఇంచార్జి గ్రామ పెద్దలు మాదా శ్రీనివాసరావు, గరిగంటి శీను గారు, మునిపల్లి చిన్న ,ఏపీ వో శ్యామ్,ఫీల్డ్ అసిస్టెంట్ బేబీ షాలిని ,నీటి సంఘం ఉపా ధ్యక్షులు బీసాబత్తుని నాగ ఆంజనేయులు, కూలీలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సెస్ చెల్లించేలా చర్యలు తీసుకుంటాం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శాఖా గ్రంథాలయం దోర్నాల గ్రంథపాలకుడు డి.వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దోర్నాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డిని కలిసి గ్రంథాలయ సెస్ గురించి అడగడం జరిగినది. ఎంపీడీవో సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా ఈ నెలలో గ్రంథాలయ సెస్ చెల్లించేటట్లు అన్ని పంచాయతీ కార్యదర్శులకు మీటింగ్ ఏర్పాటు చేసి తప్పనిసరిగా సెస్ చెల్లించేటట్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. కార్యక్రమములో చిన్న గుడిపాడు బీడీ సెల్ నిర్వాకుడు జె.శ్రీనివాసులు, వై.చెర్లోపల్లి బీడీసీఎల్ నిర్వాకుడు వి.శేషి రెడ్డి, గంటవానిపల్లి బీడీ సెల్ నిర్వాహకురాలు బి.ఆదిలక్ష్మి అందరం కలిసి ఎంపీడీవోని కలిసి గ్రంథాలయ సెస్ గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## బకాయిలను వెంటనే వసూలు చేయాలి: ఈఈ శ్రీనివాసరావు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని విద్యుత్ పెండింగ్ బకాయి లను వెంటనే వసూలు చేయాలని దరిశి ఈఈ పి.శ్రీనివాసరావు సిబ్బందిని కోరా రు. ముండ్లమూరు విద్యుత్ సబ్‌స్టేషన్ మంగళవారం ఆయన పరిశీలించారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్తు అందించాలని కోరారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు విద్యుత్ లైన్లను పరిశీలించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సబ్ ఇంజనీర్ ఇమ్మానియేల్ బాబు లైన్మెన్ ఆంజనేయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పసుపుగల్లులో వరిగడ్డి వామి దగ్ధం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పసుపుగల్లులో వరి గడ్డి వామి దగ్ధం అయ్యింది. ఆ గ్రామానికి చెందిన లక్ష్మి రెడ్డి ఆరు ఎకరాలలోని వరి గడ్డితో వామి వేసుకున్నాడు. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని అగ్నికి ఆహుతి అయ్యింది. సుమారు లక్ష రూపాయలు నష్టం జరిగిందని రైతు తెలిపారు. దర్శి నుండి వచ్చిన ఫైర్ ఇంజన్ మంటలను అదుపులోకి తీసుకువచ్చింది.

## తిరుమలనాథస్వామికి వెండి వస్తువులు బహుకరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె సమీపంలోని తిరుమలకొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి దేవస్థానం నందు స్వామివారికి అయ్యలూరివారిపల్లె వాస్తవ్యులు ముత్యాల వెంకటకొండారెడ్డి రామసుబ్బమ్మ



దంపతుల కుమారులు భాస్కరరెడ్డి, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వరరెడ్డి, అరుణసాహ కుటుంబసభ్యులు శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామివార్లకు వెండి పాదుకలు, చేతి ఆశీర్వహస్తాలును దేవస్థానం స్వామివారి సేవకులు పత్తిరామ్మూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక పూజలుచేసి స్వామివారు అమ్మవార్లకు ధరించి దాతలకు ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు, పలువురు కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రైజ్ కృష్ణసాయి గ్రూప్‌లో విద్యార్థులకు ఉద్యోగాలు



## ప్రాంగణ ఎంపికలో ఏడుగురు ఎంపిక

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలో రైజ్ కళాశాలలో 7గురు విద్యార్థులు మిరాకెల్ సాఫ్ట్వేర్ సోల్యూషన్స్ కంపెనీకి ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంత రావు తెలియచేశారు. మిరాకెల్ సాఫ్ట్వేర్ సోల్యూషన్స్, వైజాగ్ వారు రైజ్ కళాశాలలో ప్లేస్ మెంట్ సెలెక్షన్స్ నిర్వహించారు. మొదటగా విద్యార్థులకు వ్రాత పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన విద్యార్థులను రెండవ రౌండ్‌కి ఎంపిక చేసి, టెక్నికల్ టెస్ట్ నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు చివరగా హెచ్ ఆర్.రౌండ్ నిర్వహించి తద్వారా తుది జాబితాను ప్రకటిస్తారు. అందులో భాగంగానే ఫైనల్‌గా 7 గురు విద్యార్థులు ఎంపికయినట్లు, వారికీ వార్షిక వేతనం సుమారుగా రూ.3,40,000లు ఉంటుందని వారు 'సాఫ్ట్వేర్ ట్రైన్'గా తమ ఉద్యోగాన్ని నిర్వహించవలసి ఉన్నదని కళాశాల చైర్మన్ ఇస్కాల రంగమన్నార్ తెలియచేశారు. ఈసందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు ఉద్యోగాలను కల్పించినందులకు కళాశాల మేనేజ్ మెంట్ వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని, మాకు కళాశాల వారు ఇచ్చిన ఎన్నో రకాల ట్రైనింగ్స్ వల్లనే మాకు ఈ అవకాశము దక్కిందని తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్లేస్ మెంట్ ఆఫీసర్ రఘు బాబు మాట్లాడుతూ రైజ్ కళాశాల వారు ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం నుండే విద్యార్థులు కమ్యూనికేషన్, స్పీకింగ్ ఇంగ్లీష్ కంపిటీషన్స్, కోడింగ్, టెక్నికల్ లాంటి ఎన్నో శిక్షణ తరగతులను కరికులంలో ఒక భాగంగా చేసి శిక్షణ ఇస్తున్నామని విద్యార్థులు వాటిని అందిపుచ్చుకొని ఉద్యోగాలను పొందాలని విద్యార్థులకు సూచన ఇచ్చారు. కళాశాలట్రెజరర్ శిద్దా భరత్, రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక,డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ట్రైనర్లు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## గిద్దలూరు ప్రాంతవాసికి గిన్నిస్‌బుక్‌లో స్థానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పాండురంగారెడ్డి నగర్ కి చెందిన కాటేపోగు జైపాల్ (అభి), కే.ఎస్.పల్లి ఉపాధ్యాయుడు కే.సంపత్ కుమార్ గతేడు డిసెంబర్ 1వ తేదీన జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో భాగంగా హలెల్ సంగీత పాఠశాల ద్వారా ప్రపంచ స్థాయిలో జరిగిన ఆన్లైన్ మ్యూజిక్ ప్రదర్శనలో 1046 మంది విద్యార్థులు ఒక గంట సమయంలో కీబోర్డు వాయించారు. ప్రపంచ రికార్డు నెలకొల్పిన ఈ బృందంలో జైపాల్ (అభి), సంపత్ కుమార్ పాల్గొనటం జరిగింది. దీన్ని గుర్తించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు ఆనంద రాజన్, హల్లెలు మ్యూజిక్ స్కూల్ స్థాపకుడు అగస్టీన్ దండంగి సర్టిఫికేట్, గోల్డ్ మెడల్ అందించారు.

## పునుగుపాటి జయమ్మ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పునుగుపాటి రవికుమార్ మాతృమూర్తి అయిన మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు పునుగుపాటి జయమ్మ ప్రథమ వర్ధంతి వేడుకల్లో మంగళవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా మండల అభివృద్ధికి జయమ్మ కృషి మరువలేనిదని అదేవిధంగా టిడిపి ఆవిర్భావం నుండి పునుగుపాటి జయమ్మ కుటుంబ సభ్యులు టిడిపి అభివృద్ధి చేసినకృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు పునుగుపాటి రవికుమార్ బ్రదర్స్, యన్.సి. మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, జమకాల బ్రదర్స్, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## కె.వి.పాలెం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం: జడ్పిటిసి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వేమా ఎల్లయ్య ప్రథమ కుమారుడు స్వర్గీయ వేమా ఆంజనేయ ప్రసాద్ జయంతి సందర్భంగా చీమకుర్తి మండల పరిధిలోని వారి స్వగ్రామమైన కూనంనేని వారి పాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థిని విద్యార్థుల చదువుకు అవసరమైన రూ.14వేలు విలువచేసే కంప్యూటర్ కలర్ ప్రింటర్‌ను ఆంజనేయ ప్రసాద్ సోదరుడు చీమకుర్తి జడ్పిటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు చేతుల మీదుగా పాఠశాల సిబ్బందికి ఇవ్వడం జరిగింది. ఈ సదుపాయాన్ని తమ సోదరుడు ఆంజనేయప్రసాద్ కుమార్తెలు రజనీకుమారి రమాదేవి కళ్యాణి రాధలు ఏర్పాటు చేసినట్లు జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు తెలిపారు ఇటీవల తన తండ్రి వేమా యల్లయ్య వర్ధంతి సందర్భంగా పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించినట్లు ఇంకా ఏదైనా ఈ పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైన సదుపాయాలన్నీ తమ కుటుంబం తరఫున చేయనున్నట్లు జడ్పిటిసి సభ్యులు శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం పీర్ సాహెబ్ పాఠశాల సిబ్బంది వేమా శివ శంకర్ పాల్గొన్నారు.

## ఇద్దరు డీజిల్ దొంగలు అరెస్ట్

టంగుటూరు, మేజర్‌న్యూస్: హైవేలపై డీజీలను దొంగిలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు ఎస్సై వి.నాగ మల్లేశ్వర రావు తెలిపారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన ప్రకారం జిల్లా ఎస్పీ ఏఆర్, దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సింగరాయకొండ సిఐ సిహెచ్, హజరత్తయ్య పర్యవేక్షణలో తాను, తన సిబ్బందితో కలసి టంగుటూరు లారీ యూనియన్ ఆఫీస్ వద్ద, తూర్పు నాయుడుపాలెం లారీ యూనియన్ ఆఫీస్ వద్ద ఈ నెలలో జరిగిన డీజిల్ దొంగలను పట్టుకున్నట్లు తెలిపారు. వారిలో పల్నాడుజిల్లా, బొల్లాపల్లి మండలం, కేశవారిపేట తండా గ్రామానికి చెందిన 24 సంవత్సరాల మేరజోతు చిన్నహున్యా నాయక్, పలనాడు జిల్లా, బొల్లాపల్లి మండలం, కేశవారిపేట తండా గ్రామం నాకు చెందినమెర జోత్ హునా నాయక్ 35 వ్యక్తిని మంగళవారం ఉదయం 10:30 గంటలకు ఇరువురు డీజిల్ దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 220 లీటర్లు డీజిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అరెస్టు చేసిన వారిద్దరినీ కోర్టులో హాజరు పరచగా 14 రోజులు కోర్టు రిమాండ్ విధించినట్లు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## ఇంటర్ పరీక్షల్లో స్టేట్ నాల్గో ర్యాంక్ సాధించిన ఆబిర్ అహ్మద్‌ను అభినందించిన ఎక్సైజ్ శాఖ సిఐ, ఎస్ఐ



పొదిలి, మేజర్ న్యూస్ :స్థానిక విశ్వనాథపురంలోని శ్రీ వీరిశెట్టి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించి రాష్ట్రంలో నాల్గవ ర్యాంకు సాధించిన షేక్ హాబీర్ అహ్మద్ భాషను ఎక్స్చేంజ్ టి అరుణ, ఎస్ఐ వి సైమన్ లు ప్రత్యేకంగా అభినందించారు. తమ శాఖలో పనిచేస్తున్న షేక్ మస్తాన్ భాష కుమారుడు షేక్ హాబీర్ అహమ్మద్ భాష ఇంటర్ ప్రథమ సంవత్సర ఎంపీసీలో రాష్ట్రస్థాయి నాల్గవ ర్యాంక్ సాధించడం పట్ల సోమవారం స్థానిక విశ్వనాథపురం లోని అబార్కరి కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ టి అరుణ,ఎస్సై వి సైమన్ లు కేక్ కట్ చేసి ఇంటర్ పరీక్ష ఫలితాల్లో స్టేట్లో నాలుగో ర్యాంకు సాధించిన హబీబ్ అహ్మద్ భాషకు తినిపించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించాలని వారు ఆకాంక్షించారు. స్టేట్ ర్యాంక్ సాధించిన షేక్ హబీబ్ అహ్మద్ భాషను అభినందించిన వారిలో ఎక్సేంజ్ శాఖ సిబ్బంది ఉన్నారు.

## అంగన్వాడీ పౌష్టికాహార పక్షోత్సవాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అంగన్వాడీ పోషన్ పక్వాడాలో భాగంగా పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమం మంగళవారం మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని మండల కార్యాలయాల సమీపంలోని అంగన్వాడీ కేంద్రం నందు ఐసిడిఎస్ ప్రాజెక్టు వెలిగండ్ల వారి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పోషక పదార్థాలు కలిగిన పిండి వంటలు, ఆకుకూరలు, పప్పుదినుసులను ప్రదర్శించారు. అనంతరం పలువురు అధికారులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషిచేయాలని అదేవిధంగా పోషక పదార్థాలు తీసుకోవడం వలన ఉపయోగాలు గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యల్.బ్రహ్మయ్య, ఎంఇఓలు ప్రసాదరావు, కొండారెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ హిమద్యుతి, వెలుగు ఎపియం యం.లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గంధం శామ్యూల్, టీచర్ మాలకొండయ్య, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో మాజీ కలెక్టర్ విజయ్‌కుమార్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల శ్రీశ్రీనగర్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఉపాధ్యాయులు సుదర్శి భాస్కర్ రావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా మాజీ కలెక్టర్ విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన భావజాల సిద్ధాంతాన్ని, ఆయన అందించిన మాస్టర్‌కి గురించి వివరించారు. గుంటూరు నెల్లూరు ప్రకాశం జిల్లాల స్థాయిలో కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి జువ్విగుంట యల మంద 60వేల రూపాయలు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూటూరి రాంబాబు, ఉపాధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి సుకుమార్, ట్రెజరర్ సుబ్బారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మే 10న జాతీయ లోక్ అదాలత్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మే 10వ తేదీన జాతీయ లోక్‌అదాలత్ గిద్దలూరు కోర్టు ప్రాంగణంలో జరుగుతుందని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఏ.ఓంకార్ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. గిద్దలూరు కోర్టుల పరిధిలోని పోలీస్ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు మంగళవారం న్యాయమూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవలసినదిగా జడ్జి ఆదేశించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ మాట్లాడుతూ హైబ్రిడ్ పద్ధతి ద్వారా కూడా కేసులను రాజీ చేస్తున్నామని, కాబట్టి రాజీ పడదగిన క్రిమినల్ కేసుల్లో కక్షిదారులకు అవగాహన కల్పించి, వారి కేసులను రాజీచేసుకొని, ఇరుపక్షాలు సంతోషంగా ఉండేటట్లు చూడాలని జడ్జి తెలియజేశారు. ఫోటో, ఆధార్‌కార్డ్ తప్పనిసరి అన్నారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.అరుణకుమారి, కంభం ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ కే.ప్రేమ్ కుమార్, కొమరోలు ఎస్సై జె.నాగరాజు, గిద్దలూరు ఎస్సై పి.ఇమ్మానుయేలు, కంభం ఎస్సై బి.నరసింహారావు, అర్ధవీడు ఎస్సై బి.సుదర్శన్ యాదవ్, రాచర్ల హెడ్ కానిస్టేబుల్ బి.సురేష్, కోర్టు కానిస్టేబుల్స్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com





## ముందస్తుగా షేక్ రియాజ్‌కి జన్మదిన శుభాకాంక్షలు

### – రవిప్రియ మాల్‌లో బర్త్‌డే సంబరాలు –

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 17న జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఒంగోలులోని రవిప్రియ మాల్‌లో రవిశంకర్ గ్రూప్ అధినేత, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ ఆధ్వర్యంలో ముందస్తు జన్మదిన సంబరాలు చేశారు. గజ



మాలతో సత్కరించి, కేక్‌ను కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్,తదితర ఒంగోలు నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.







## మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ విద్యాసేవలు అభినందనీయం

**– ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థినీలకు ప్రోత్సాహస్కాలర్ షిప్పులు**
**– 68 మంది బాలికలకు స్కాలర్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

ఒంగోలు, మేజర్‌న్యూస్: అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చదువుతూ పబ్లిక్ పరీక్షలలో ప్రతిభ చూపిన బాలికలకు మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున మంగళవారం స్థానిక ఏకెవికె కాలేజీలో జరిగిన స్కాలర్ షిప్పుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మౌళిక వసతులు కల్పిస్తూ ప్రతిభ కలిగిన భోధనా సిబ్బంది ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు చెప్పారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వాటి ఫలితంగానే ఇంటర్మీడియట్లో మెరుగైన ఫలితాలు వచ్చాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలతో పాటు మలబార్ ఛారిటబుల్ ట్రస్టు వంటి సంస్థలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తానూ స్కూల్ వయస్సులోనే కలెక్టరు కావాలని నిర్ణయించుకున్నాననీ, అప్పటి నుంచే ఆ దిశగా అడుగులు వేశానని వారిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా మద్దిపాడు, సింగరాయకొండ, టంగుటూరు, కొండపి, ఉప్పుగుండూరు, చీమకుర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజీలలోని 68 మంది బాలికలకు సిఎస్ఆర్ నిధులతో రూ.5.66 లక్షల విలువైన చెక్కులను కలెక్టరు వారికి అందించారు. మలబార్ గోల్డ్స్ ఒంగోలు స్టోర్ హెడ్ శామ్యూల్ మాట్లాడుతూ ధారిటి క్రింద 5 శాతం సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతిభ గల బాలికలకు ప్రోత్సాహక స్కాలర్‌షిప్పులు ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 1928 మంది బాలికలకు రూ.1.67కోట్లను ఇస్తున్నట్లు తెలిపారు. 'ఎంపవరింగ్ ఎడ్యుకేషన్ ఎంపవరింగ్ మదర్ హుడ్' ఇతివృత్తంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎంపి అహమ్మద్ మాట్లాడుతూ ఈ ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య మాత్రమే అన్నారు. విద్యా అవకాశాలను విస్తృతం చేయడం, జీవితాలను మార్చడం అనే మలబార్ గ్రూప్ యొక్క బలమైన నమ్మకానికి ప్రత్యేక నిదర్శనం మాస్కాలర్‌షిప్ ప్రోగ్రామ్. ఈప్రోత్సాహక స్కాలర్‌షిప్పులు అందుకున్న బాలికలు మాట్లాడుతూ తమకు ఆర్థిక సహాయం చేసిన మలబారు ఛారిటబుల్ ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమ విద్యా అవసరాలకు వీటిని ఉపయోగించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐవో సైమన్ విక్టర్, ప్రిన్సిపాల్ రామిరెడ్డి, మలబార్ గోల్డ్ మేనేజర్ గోపి, మార్కెటింగ్ ఇంచార్ట్ జమీర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శిద్ధా హనుమంతరావు, పుష్పలత షష్ఠి పూర్తి వేడుకల్లో ప్రముఖులు

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల దంపతులు, శిద్ధా రాఘవరావు కుటుంబ సభ్యులు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని సంతపేట షిర్డీ సాయిబాబా దేవస్థానంలో మంగళవారం జరిగిన శిద్ధా హనుమంతరావు, శ్రీమతి పుష్పలత షష్ఠి పూర్తి వేడుకులకు ప్రముఖులు హాజరైయ్యారు. మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, ఆయన సతీమణి శిద్ధా లక్ష్మీ పద్మావతి, శిద్ధా సుధీర్ కుమార్ ఆయన సతీమణి శిద్ధా శృతి, మన్యం సునీత, శిద్ధా వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారితో పాటు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ దంపతులు పాల్గొని శిద్ధా హనుమంతరావు దంపతులకు శుభాకాంక్షలను తెలియజేశారు.





## విద్యారంగ సేవలకు అరుదైన గౌరవం

### – క్విస్ విద్యా సంస్థల అధినేత నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు
### – పోస్ట్ డాక్టోరియల్ ఫెలోషిప్ ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి మరో ఘనత సాధించారు. అంతర్జాతీయస్థాయి గుర్తింపు పొందారు. మలేషియా కౌలాలంపూర్‌లోని టాప్ యూనివర్సిటీ అయిన యూసీఎస్ఐ విశ్వవిద్యాలయం నుంచి పోస్ట్ డాక్టోరియల్ ఫెలోషిప్ (పీడీఎఫ్) అందుకున్నారు. అంతర్జాతీయ పరిశోధన, నిర్వహణలో కంప్యూటర్ సైన్స్, డిజిటల్ ఇన్నోవేషన్ సహకారం అనేది ఒక ముఖ్యమైన మైలురాయి అనే అంశంపై కల్యాణ్ చక్రవర్తి రిసెర్చ్ చేసినందుకుగాను పీడీఎఫ్ అందించారు. కౌలాలంపూర్‌లో ఏప్రిల్ 12న జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దాతుక్ టీఎస్ డాక్టర్ రోహన్ బింటీ యూసఫ్ కల్యాణ్ చక్రవర్తికి పీడీఎఫ్ సర్టిఫికెట్ అందజేశారు. పీడీఎఫ్ అందుకుని అంతర్జాతీయ స్థాయలో గుర్తింపు తెచ్చుకున్న కల్యాణ్ చక్రవర్తికి క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, క్విస్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, సిబ్బంది ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలసిన సహకార జిల్లా అధికారి ఇందిరా దేవి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా సహకార అధికారిగా ఎన్. ఇందిరా దేవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. డిప్యూటీ రిజిస్ట్రర్ ఓఎస్‌డిగా ఉన్న ఇందిరాదేవి కలెక్టర్ ఉత్తర్వులతో పిడిసిసిబిగా పూర్తి బాధ్యతలు చేపట్టారు.

## నేడు 'విజయదశమి' నాట ప్రదర్శన

ఒంగోలు, మేజర్‌న్యూస్ :తెలుగునాటక రంగ దినోత్సవం కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా నేడు బుధవారం సాయంత్రం 7 గంటలకు శ్రీకళా ప్రకాశం ఒంగోలు వారి పౌరాణిక పద్య నాటకం "విజయదశమి" నాటక ప్రదర్శన ను సి.వి.యన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో జరుగును అని ప్రధాన కార్యదర్శి జి.వెంకటరామయ్య తెలిపారు. కళాకారులు కళాభిమానులు, కళా పోషకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని నాటకాన్ని జయప్రదం చేసి కందుకూరి వీరేశలింగం పంతులుకి నివాళి అర్పించవలసిందిగా కోరారు. ఈకార్యక్రమానికి సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరాణిక రంగస్థలం నటులు ధేనువకొండ సుబ్బయ్య, రిమ్స్ బాబురావు, జి. సుబ్బారావు, పొదిలి బాల గురవయ్య, బ్రహ్మయ్య, జి. శ్రీనివాసరెడ్డి, పిచ్చయ్య పంతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మందులు నిలువ ఉంచితే కఠిన చర్యలు



కొమరోలు, మేజర్‌న్యూస్: అక్రమంగా దీపావళి మందులు నిలువఉంచితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ జే.నాగరాజు మండలంలోని పలు మందులు అమ్మే షాపులను తనిఖీ చేసిన సందర్భంగా యజమానులకు ఆయన తెలియజేశారు. ఇటీవల విశాఖపట్నంలో దీపావళి మందు సామాగ్రిని నిర్వహించిన షాపుల్లో జరిగిన అగ్నిప్రమాదంపై షాపులో యజమానులకు వివరించి ఇకముందు రాష్ట్రంలో అటువంటి ఎక్కడ పునరాగం కాకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన ఘన అక్కడే కానీ దీపావళి మందులకు సంబంధించిన క్రాకర్స్ ఎక్కడ నిలువ ఉంచరాదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆయా షాపుల యజమానులు పాల్గొన్నారు.

# యువతకు ఎస్పీ హెచ్చరిక



బాపట్ల, మేజర్‌న్యూస్: యువతను క్రికెట్ బెట్టింగ్ లకు ప్రోత్సహించే వారిని ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని హోటల్‌లు, లాడ్జ్‌లు, రిసార్ట్స్, దాబాలు, రెస్టారెంట్‌లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కొత్త వ్యక్తులు, అనుమానితులను విచారించారు. బస చేసే ప్రతి ఒక్కరి వివరాలు క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులకు తెలిపి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని హోటల్ లు, లాడ్జిలు, రిసార్ట్స్, దాబాలు, రెస్టారెంట్ లను రాత్రి పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది స్వార్థపరులు వారి స్వలాభం కోసం యువతను బెట్టింగ్ ఊబిలోకి లాగే అవకాశం ఉంద ఓన్నారు. అటువంటి వారు ప్రధానంగా లాడ్జిలు, హోటల్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, దాబాలను అడ్డాలుగా చేసుకొని వారి కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి వారి కార్యకలాపాలను కట్టడి చెయ్యాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ తనిఖీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించినా, ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఎవరైన బెట్టింగ్ లకు పాల్పడు తున్నట్లు సమాచారం ఉన్నయడల నిర్వాహకులు సంబంధిత పోలీసు లకు వివరాలు తెలపాలన్నారు. క్రికెట్ బెట్టింగ్ లు ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం ఉన్న యెడల సంబంధిత పోలీసులకు (లేదా) డయల్ 100/112 నెంబర్ లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



దర్శి, మేజర్‌న్యూస్: అఖిల భారత యువజన సమాఖ్య 17వ జాతీయ మహాసభల గోడ పత్రికలను స్థానిక గుజ్జుల సరళ దేవి భవన్ సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ యువతను అన్ని రకాలుగా మోసం చేస్తున్న పాలకులపై ఉద్యమించడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. 2025 మే 15-18 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి లో నాలుగు రోజుల పాటు జరగనున్నాయని, ఈ మహాసభలకు వివిధ దేశాలు, వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నట్లు, ఈ మహాసభల్లో ఆయా రాష్ట్రాలలో యువజన రంగం పట్ల పాలకులు అనుసరిస్తున్న విధానాలపై నిర్దిష్టమైన చర్చలు ఉంటాయని, అనంతరం తీర్మానాల ద్వారా భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పుట్టా సుబ్బారావు, గులాం హుస్సేన్, పూర్ణచంద్రరావు, మస్తాన్, ఏఐఎస్ఎఫ్‌అధ్యక్ష కార్యదర్శులు పి.పవన్, రామాంజి యాదవ్, జి.స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వంగడాలపై అవగాహన కలిగి ఉండాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి రైతు ఉత్పత్తి దారుల సంస్థలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీరామకృష్ణ అధ్యక్షతన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్- వేరుశెనగ, కార్యక్రమం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ మాట్లాడుతూ ఈ కేంద్ర పథకం ద్వారా ప్రభుత్వం రైతులకు నూతన వంగడాలను యాజలి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా అందిస్తుందని, శాస్త్రవేత్తలు సిఫారసు మేరకు హెక్టారుకు 150 కిలోల విత్తనం రైతులకు ఉచితంగా అందిస్తుందని తెలిపారు. రైతుల పొలాలలో మట్టి నమూనాలను వ్యవసాయ శాఖ ద్వారా తీయించి, నేలలోని సారాన్ని బట్టి పంటకు అవసరమయ్యే పోషకాలను వేసుకొనే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. రైతులు సమిష్టిగా కృషి చేసి ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. యాజలి ఉత్పత్తి దారుల సంస్థ చైర్మన్ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ రైతులు ఈ పథకం ద్వారా పండించిన పంటను తమ సంస్థ ద్వారా కనీస మద్దతు ధర కల్పిస్తూ మార్కెట్ రేటు కంటే ఎక్కువ రేటుకు తాము కొంటామని తెలియజేశారు. శాస్త్రవేత్త మురళీ నాయక్ మాట్లాడుతూ ఇటీవల విడుదలైన వంగడాలైన ట్యాగ్ 73, టిసిజిఎస్ 1694 మొదలగు రకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, శాస్త్రవేత్త మురళీ నాయక్ , రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టిన చందోలు ఎస్సై



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు సెంటర్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చందోలు ఎస్ఐ వెంకట శివకుమార్ చర్యలు చేపట్టారు.దీనిలో భాగంగా మంగళవారం చందోలు సెంటర్లో వాహనదారులకు తమ వాహనాలను ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పార్కింగ్ పద్ధతిలో తమ వాహనాలను నిలుపుకోవాలని ఎస్ఐ వెంకట శివకుమార్ సూచించారు. చందోలు సెంటర్లో షాపులో యాజమాన్యానికి షాపు ముందు నిలుపుదల చేసే ప్రతి ఒక్క వాహనం ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా నిలుపుదల చేయాలని షాపుల యాజమాన్యానికి ఎస్సై సూచించారు.

## అంగన్‌వాడీకి వచ్చే పిల్లల వివరాలను సేకరించాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలం దోర్నాల విద్యా శాఖ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి ఎం.నాసర్ రెడ్డి సమావేశానికి హాజరై మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరమునకు అంగన్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు నిండినటువంటి పిల్లల వివరాలు తీసుకొని వారికి సంబంధించి నటువంటి ఆధార్ కార్డ్, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ వంటివి తప్పులు ఉంటే సరి చేయించు కోవాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ మాట్లాడుతూ 5, 7, 8 తరగతులకు ప్రమోట్ అయిన విద్యార్థుల వివరాలు పాఠశాల ఉపాధ్యాయులు తీసుకొని వారిని డ్రాప్ అవుట్ కాకుండా తిరిగి పాఠశాలలు ఉండే విధంగా విధంగా వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు పంపాలని తెలిపారు. అలాగే మండలంలో ఎక్కువగా విద్యార్థులు వలసలకు వెళుతుంటారని వారిని గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది బడి బయట పిల్లలు ఎవరు ఉండకుండా చూడాలని తెలిపారు. మండల విద్యా శాఖ అధికారి 2 కొండల రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం క్లస్టర్ ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అలాగే క్లస్టర్ స్థాయిలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు వారి పరిధిలోని సచివాలయం సిబ్బందితో మాట్లాడి విద్యార్థుల వివరాలు వారు పాఠశాలలకు వెళుతున్నారా లేదా అని విద్యార్థుల సమాచారం సేకరించి పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు , విద్యాశాఖ సిఆర్ఎంటిలు తదితరులు పాల్గొన్నారు.

## సౌర్య విద్యుత్‌పై డ్వాక్రా సంఘాలకు అవగాహన కార్యక్రమం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాల్ లో గృహ సముదాయాలకు సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ అవసరాలు అందించు అంశమై డ్వాక్రా సంఘాలకు అవగాహన కార్యక్రమం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ధ్రువ సోలార్ పవర్ వారు ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ పథకం ద్వారా 25 సంవత్సరాల సోలార్ లైఫ్ తో నెలకు 360 సోలార్ యూనిట్లను ఉత్పత్తి చేయడం ద్వారా కరెంట్ బిల్లును ఆదా చేసుకోవచ్చని ధ్రువ సోలార్ పవర్ ప్రతినిధులు మెప్మా సిబ్బందికి అవగాహన కల్పించారు. ముందుగా రూ.20000 /- బ్యాంకు లో డిపాజిట్ చేస్తే సోలార్ సిస్టం ఇన్స్టాల్ చేస్తారు.తదుపరి బ్యాంకు ద్వారా లోన్ రూ.1,80,000 /-మంజూరు చేస్తారు. 45రోజులు తరవాత,రూ. 78000 /-సబ్సిడీ వస్తుంది ఈ పెట్టుబడి మొత్తాన్ని నెలసరి వాయిదాల పద్ధతి లో చెల్లింపు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమములో మెప్మా సీ. యం. యం. నర్రా సుబ్రహ్మణ్యం, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## ఉమాకాంత్, వంశీకృష్ణలు ఏకగ్రీవం



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శిగా కనిగిరి చెందిన మారేళ్ల ఉమాకాంత్, పురోహిత విభాగం రాష్ట్ర కార్యదర్శిగా తిమ్మరాజు వంశీకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఏలూరు లోని అంబికా రెసిడెన్సీలో రాష్ట్ర బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర సంఘం ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర అధ్యక్షుడిగా కోనేరు సతీష్ శర్మ, గౌరవ అధ్యక్షునిగా బలుసు శివ శంకర్, ప్రధాన కార్యదర్శిగా మనోహర్ రావు, కోశాధికారిగా పులిపాక ప్రసాద్, సలహా సంఘ చైర్మన్గా సత్యవాడ దుర్గాప్రసాద్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంఘ సేవా సమాఖ్య కార్యదర్శి మారెళ్ళ ఉమాకాంత్, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య పురోహిత విభాగం కార్య నిర్వహణ కార్యదర్శి తిమ్మరాజు వంశీకృష్ణలు అధ్యక్షుడు సతీష్ శర్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సంఘ అధ్యక్షురాలు కుసుమకుమారి, రాష్ట్ర నాయకులు దామరాజు క్రాంతి కుమార్, రెంటచింతల మధుసూదన్ శర్మ, కనిగిరి బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు సత్యగోపాల్, సాయిబాబా దేవాలయం ఉపాధ్యక్షుడు సింగరాజు మలకొండేశ్వర రావు, బ్రాహ్మణ పెద్దలు అగస్త్య రాజు హనుమంతరావు, ఎన్‌జిఓ సంఘం మాజీ నాయకులు మతుకుమల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మంగళవారం సాయంత్రం మండలంలో ఈదురు గాలులతో కూడిన వాన బీభత్సం సృష్టించింది. మండలంలోని నల్లమడుగుల గ్రామంలో యానాదికాలనీలో ఎస్టీకుటుంబానికి చెందిన ఇరువురు మహిళలు ఉరుములు మెరుపులకు గురై స్పృహకోల్పోయి వైద్యశాలలో చికిత్స పొందారు. సాయంత్రం సుమారు నాలుగు గంటల నుండి గంటకుపైగా ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఈసందర్భంగా పెద్దపెద్ద గాలులతో కూడిన వర్షానికి పలుచోట్ల విద్యుత్ వైర్లు తెగిపడి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా పలుచోట్ల చెట్లకొమ్మలు విరిగి పడినట్లు సమాచారం. సాయంత్రం అనుకోకుండా కురిసిన వర్షానికి వరి, పసుపు ఇతర పంటలకు నష్టం ఏర్పడగా వేసవి ఎండలు తీవ్రనీటివిద్దడి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు,పశుపోషకులు సుమారుగా వర్షం పడటంతో ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించండి



అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యార్థుల చదువుకు అవసరమైన అన్ని వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించడం జరిగిందని తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సింగరకొండ పాలెం మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకబ్ అన్నారు. సింగరకొండపాలెం ఉపాధ్యాయులు అడ్మిషన్స్ కోసం గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు ను బుధవారం వారి వారి ఇళ్లకు వెళ్లి కలవడం జరిగింది. పాఠశాల వచ్చే సంవత్సరం నుండి మోడల్ ప్రైమరీ పాఠశాల గా మారుతున్నందున ప్రతి తరగతి కి ఒక టీచర్ అందుబాటులో ఉంటారని తల్లిదండ్రులు కి తెలియపరిచారు. నూతన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, రుచికరమైన మధ్యాహ్నం భోజనం తో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కొరకు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. నూతన అడ్మిషన్స్ గా 1 వ తరగతి కి 10 మంది విద్యార్థులు ను పాఠశాలలో అడ్మిషన్ చేసినట్లు ప్రధాన ఉపాధ్యాయులు జాకబ్ తెలిపారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎన్ హనుమంతరావు, ఐతా శ్రీనివాసరావు, బేతాల పూర్ణచంద్రరావు, అంగన్వాడీ కార్యకర్త నాగమణి పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ...



బాపట్ల, మేజర్‌న్యూస్: వేసవిలో నీటి ఎద్దడి రానివ్వకుండా ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఇరిగేషన్ అధికారులతో సంప్రదించి రోజు త్రాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు నీటి ఎద్దడి నివారణకు బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించిన విషయం తెలిసిందే. వేసవికాలంలో ఉష్ణోగ్రతలు అధికమవుతున్న తరుణంలో బాపట్ల పట్టణం ప్రజలకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి నీటి సరఫరా చేస్తున్నారు క్రమేపి నీరు తగ్గు మొహం పడటంతో రోజు మార్చి రోజు మీరు సరఫరా చేసేందుకు పురపాలక సంఘం ప్రకటన జారీ చేసింది. ఈ విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి కృపాల కమిషనర్ చర్చించారు. వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి వేసవికాలంలో ప్రజలు త్రాగునీరు కోసం ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సుముఖంగా స్వీకరించిన ఇరిగేషన్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన రోజు నీటి సరఫరాకు చర్యలు చేపట్టారు.

## అంగన్వాడి, ఆశా వర్కర్లకు పోషణ పక్వాడ పక్షోత్సవాలు




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం మండల పరిషత్ సమావేశపుకార్యాలయం నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఆశా వర్కర్లకు పోషక విలువలు గల పక్వాడ పక్షోత్సవాలు ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోషక విలువ కలిగిన పండ్లు కూరగాయలు ఆకుకూరలతో తక్కువ ఖర్చుతో ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఈ కార్యక్రమం మండల స్థాయి అధికారులతో నిర్వహించడం జరిగింది. కాగా ఈ ఆహార పదార్థాలను వంటలు చేయించేందుకు ఆశా వర్కర్లకు అందంగా అంగన్వాడి వర్కర్లకు, కుకింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కుమార్ఎంఈఓ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ వైద్యాధికారులు ఈ ఈఓపిఆర్డి రామ సుబ్బయ్య, అంగన్వాడి సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు అంతా పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో అంగన్వాడి సెంటర్‌లో పోషణ పక్వాడ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కామేపల్లి సెక్టార్ పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్లో మంగళవారం సెక్టార్ సూపర్వైజర్ ఎల్.విజయ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఉన్న పోషక విలువల గురించి బాలామృతం ఏ వయసు పిల్లలకు ఎలా ఉపయోగించాలి తెలియపరచడం జరిగిందన్నారు. అంతేకాక పిల్లల బరువు తక్కువగా ఉన్న పిల్లలకు ఎత్తులు బరువులు తీయించడం జరిగిందని ఆమె సందర్భంగా తెలిపారు తల్లి పాల గురించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ గ్రామ సర్పంచ్ రావి నాగేంద్రమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొనడం సర్పంచుల సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మరోసారి గుర్తు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక ఆహారం ప్రభుత్వం కల్పిస్తుందని వాటిని వినియోగించు కోవాలని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సచివాలయ కార్యకర్తలు పి.శకుంతల, మాధవి, నాగరత్నం, ఎస్.రాణి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# తాగునీరు అందించండి మహాప్రభో

- నిజాంపట్నం పంచాయతీ ధర్వేజ్ పాలెం గ్రామ ప్రజలకు తాగునీటి కష్టాలు
- దాహార్తి తీరని గ్రామ ప్రజలు, పట్టించుకోని అధికారులు
- పలుమార్లు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం
- ప్రజల ప్రాణాలతో చలగాటమం





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం పంచాయతీ దర్వేజిపాలెం గ్రామంలో సురక్షిత మంచి నీటి పథకం ద్వారా గ్రామ ప్రజలకు చుక్క నీరు కూడా అందటం లేదని నీటి కోసం గ్రామ ప్రజలు పడరాన్ని పాట్లు పడుతున్నామని ధర్వేజిపాలెం గ్రామస్తులు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే నిజాంపట్నం పంచాయతీ దర్వేజ్ పాలెం గ్రామంలో 180 ముస్లిం మైనార్టీ కుటుంబాలు మరియు ఎస్టీ 10 కుటుంబాలు వారు ఉన్నారు. అయితే ఈ గ్రామానికి త్రాగునీటి కొరకు పైపులైన్లు గతంలో పైపులు లోతుగా వేయటం వలన వచ్చే నీరు వారికి అందటం లేదని అక్కడ అక్కడ పైపులు దగ్గర గుంటలు తీసిన అప్పటికిచుక్క నీరు కూడా పైకి రావడం లేదని దీంతో నిరాశతో దాహంతో అలమటిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతి అధికారులకు పలుమార్లు నీటి సమస్యపై మొరపెట్టుకున్న ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని అసలే వేసవికాలంలో ఇలాంటి పరిస్థితి వస్తే మేము ఎవరికీ చెప్పుకోవాలి అంటూ వారు మదన పడుతున్నారు. పేరుకే అధికారులు, రాజకీయ నాయకులు సమస్యను తమ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ తమకేమీ పట్టి పట్టనట్లుగా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలు గాలికి వదిలేస్తున్నారని గ్రామ ప్రజలు ఆలోచిస్తున్నారు. వేసవికి ముందే మండల పంచాయతీ అధికారులు త్రాగునీటి సమస్యలు తీర్చేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి ముందస్తు చర్యలు చేపట్టాలి కానీ అధికారులు ఎలాంటి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు స్పందించి దర్వేజ్ పాలెం గ్రామంలో ఉన్న ప్రజల అన్నింటి సమస్యను చేర్చాలని గ్రామ ప్రజలు కూర్చున్నారు.

**వివరణ :** ఈ సమస్యలపై పంచాయితీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావుని వివరణ కోరగా ఈ విషయం పై ఆ గ్రామంలోకి వెళ్లి సమస్యను పరిశీలించి త్వరలో గ్రామానికి త్రాగునీరు అందేలా చర్యలు చేపడతామని ఆయన చెప్పారు.

## విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదగగలం

### ఎంఈఓ నీలం దేవరాజ్




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని అద్దేపల్లిలో మంగళవారం సాంస్కృతిక కార్యక్రమాలు,ముగ్గులు,ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.అనంతరం ముఖ్య వక్తులుగా విచ్చేసిన ఎంఈఓ నీలం దేవరాజ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.బిఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవడం అంటే బోధించు,సమీకరించు, పోరాడు అనే నినాదాలను ముందుకు తీసుకు వెళ్లడమే నన్నారు.దళితవాడలో పిల్లలు చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని,బాగా చదివించుకుని ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా తీర్చిదిద్దాలని అప్పుడే గ్రామాలు, కుటుంబాలు అభివృద్ధి చెందుతా యన్నారు. మరో అతిథి భట్టిప్రోలు ఎస్ ఐ. యం శివయ్య మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ కుల వివక్షత అంటరాని తనాన్ని ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి మన దేశానికే రాజ్యాంగాన్ని వ్రాశారన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో నడవాలని మత్తు,మద్యం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.అనంతరం గ్రామంలో ఇంటర్మీడియట్,పదో తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి,ముగ్గులు,ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో మద్దిరాల ఆనందరావు కసుకుర్తి భాస్కర్,దాసరి కిరణ్, అంబేద్కర్ యూత్ సభ్యులు అమ్రేష్,ప్రదీప్, ఆనంద్, ప్రకాష్, బాబి,విన్సీ బాబు,రాజేష్, రాంబాబు, సంఘ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని దోర్నాల యూనిట్ చిన్న గుడిపాడు గ్రామంలో కర్రా రాములు యూనిట్ ఇంచార్జి ఆద్వర్యంలో ముందు రోజు కేఏపి ర్యాలీ చేసి మంగళవారం గ్రామ సభ ఏర్పాటు చేసి నాయకులు సర్పంచులను ఆహ్వానించి ప్రకృతి వ్యవసాయ విధానంలో పిఎండిఎస్ ప్రాముఖ్యతను క్షుణ్ణంగా వివరించారు. కషాయాలు అంతర పంటలు గురించి రైతులకు అర్థమయ్యె విధంగా వివరించారు. ఎస్2ఎస్ రైతుకు సన్మానం చేయ డం జరిగింది. సభ అనంతరం పిఎండిఎస్ వేస్తామని 30 మంది విత్తనాలు అడిగారు. ఒక రైతు వంగ పంటకు పురు గు నివారణకు కషాయాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల, సర్పంచి, ఐసిఆర్‌పియస్ వెన్నా సుబ్బారెడ్డి, కాట ిపల్లి రూతమ్మ, ఇరగదిండ్ల గాలేయ్య, బట్టు భాస్కర్ రెడ్డి, కర్రా రాములు, యూనిట్ ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి, షిరిడి సాయి మందిర వార్షికోత్సవం

పంగులూరు , మేజర్ న్యూస్: మండలంలోని ముప్పవరం గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ,షిరిడి సాయి నాథ మందిరం 21 వార్షికోత్సవం ను ఘనంగా నిర్వహించారు. మంగళవారం షిరిడి సాయినాథుని శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా



తీర్చిదిద్దారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపత సమేతంగా భక్తులు స్వామివారి అభిషేకం హోమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో వందలాదిమంది భక్తులు దేవాలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించి పూజలు నిర్వహించారు. గ్రామంలో శ్రీ లక్ష్మీగణపతి షిరిడి సాయి బాబా ఉత్సవమూర్తుల బ్రహ్మోత్సవం నిర్వహించారు . శ్రీ షిరిడి సాయిబాబా భక్తులు సహస్రాలతో పంచామృత అభిషేకం నిర్వహించారు. శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ యామిని నాగేశ్వరరావు, గరిమిడి శ్యామ్ , గరిమిడి జగన్ మోహన్ రావు పలువురు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

